:: "సుందరకాండ పఠనం" - కార్యక్రమ ప్రారంభంలో ... :: (10.04.2021)

**01.** పల్లవి : ఏమయా రఘురామయా । మమ్మేల ఏల ఏలవయా ॥
దయగలవాడవనీ । దీనుల జాడవనీ । ఘనముగ పొగిడితిమే ।
పూజలు చేసితిమే । మేమూ మీ వారమయా । భారము కామయా ॥
॥ ఏమయా ॥

**02.** చరణం :
ముదుసలి దశరథుని కొడుకై బ్రోచితివే । యాగము రక్షించి గురువుని కాచితివే ।
పెళ్ళున విల్లు విరిచి సీతమ్మను చేపట్టితివే । మేమూ మీ వారమయా భారము కామయా ॥
॥ ఏమయా ॥

**03.** చరణం :
ఎంగిలి పళ్ళిచ్చిన శబరి నీకు అక్కనా । నదిని దాటించిన గుహుడు నీ తమ్ముడా ।
పాపము చేసి కూడ కాకియు నీ చుట్టమా । మేమూ మీ వారమయా ఆ దరి చేర్చవయా ॥
॥ ఏమయా ॥

**04.** చరణం :
అల్లరి కోతులతో అంబుధి దాటితివే । శత్రువు తమ్ముని కూడ అక్కున చేర్చితివే ।
కోతిని తీర్చిదిద్ది దేవుని చేసితివే । మేమూ మీ వారమయా ఆ దరి చేర్చవయా ॥
॥ ఏమయా ॥

**05.** చరణం :
కొండల రాయుడవై పండుగలు చేసుకుంటూ ।
నిండిన భక్తుల నుండి మెండుగ పిండుకుంటూ ।
దండిగ బంగరు నగలతో బంగరు కొండగ మెరిసే ।
ఏడు కొండలవాడా నీ బంటుల బ్రోవవయా ॥ ॥ ఏమయా ॥

\- - -